క్లుప్తంగా

గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న గండ్రత్ సుజాత

కైలాస్‌నగర్: కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ గండ్రత్ సుజాత అన్నారు. శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని ఖుర్షిద్ నగర్ పరిధిలోని 15, 16, 17 పోలింగ్ బూత్ కమిటీలను నియమించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై వారికి దిశ నిర్దేశం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిల్కూరి లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుడిపెల్లి నగేశ్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు అంబకంటి అశోక్, నసీం, సుదర్శన్, మునీర్, బషీర్, నాందేవ్, మోతీరాం తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన నాయకులు

కైలాస్‌నగర్: తెలుగుదేశం ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి అల్లూరి రాజారెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎండీ రఫీక్ శనివారం రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను కలిశారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, ఆదిలాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేలా తమకు అవకాశం కల్పించాలని కోరారు.

గుండెపోటుతో రైతు మృతి

ఇచ్చోడ: మండలంలోని చించోలి గ్రామానికి చెందిన ముస్తాక్(52) రైతు శనివారం గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ముస్తాక్ శనివారం ఉదయం చించోలి నుంచి బైక్‌పై మహారాష్ట్రలోని కిన్వట్ తాలుకలోని మాండ్వికి శనగ విత్తనాలు కొనుగోలు చేసేందుకు వెళ్లాడు. మాండ్వి సమీపంలో ఛాతిలో నొప్పి రావడంతో రోడ్డు పక్కన బైక్ ఆపి మంచినీళ్లు తాగాడు. నొప్పి తగ్గకపోగా గుండె పోటుతో అక్కడిక్కడే మృతి చెందారు. అటు నుంచి వెళ్తున్న ప్రయాణికులు గమనించి మాండ్వి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన వారికే ఓటు

బోథ్: ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన వారికే ఓటు వేస్తామని టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మనోజ్ తెలిపారు. మండలంలోని సోనాలలో నియోజకవర్గ కమిటీలను నియమించారు. ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా లింగంపెల్లి ప్రసన్న కుమార్, కో ఇన్‌చార్జిగా ముక్కెర అశోక్, నడికుంట పెంటన్న, గోడ్కె మధుకర్, బోథ్ ఇన్‌చార్జిగా జువ్వాక నర్సిములు, కో ఇన్‌చార్జిగదా కత్తి గంగాధర్‌లను నియమించారు.

25 నుంచి సోయా, మొక్కజొన్న కొనుగోళ్లు

బోథ్: బోథ్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఈనెల 25 నుంచి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో సోయాబీన్, మొక్కజొన్న కొనుగోళ్లు చేపడుతున్నట్లు పీఏసీఎస్ సీఈవో గోలి స్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోయా రూ.4600, మొక్కజొన్న రూ. 2090 మద్దత ధరతో కొనుగోలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు పంటను ఆరబెట్టి మార్కెట్‌కు తీసుకురావాలని కోరారు.

ధ్యానంతోనే మానసిక పరిపక్వత



మాట్లాడుతున్న మహ్మద్ షరీఫ్

జైనథ్: ధ్యానంతో ఒత్తిడి, భయం, ఆందోళనలు తొలగిపోయి మానసిక పరిక్వత సాధ్యమవుతుందని హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ జోనల్ కోఆర్డినేటర్ మహ్మద్ షరీఫ్ అన్నారు. శనివారం మండలంలోని కరంజి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ధ్యానోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. మూడు రోజులుగా విద్యార్థులకు ధ్యానం గురించి బోధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగు జ్యోతి రతన్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అన్నదానం

బోథ్: మండల కేంద్రంతో పాటు సొనాల, కనుగుట్టతో గ్రామాల్లో శనివారం దుర్గామాత మండపాల వద్ద అన్నదానం నిర్వహించారు. సొనాలలో ఎంపీపీ తుల శ్రీనివాస్ పాల్గొన్నారు. కాగా దుర్గామాత వద్ద మహిళలు కుంకుమార్చన పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

దాండియా సందడి..

- ఉత్సాహంగా సంప్రదాయ నృత్యం
- తరతరాల ఆచారాన్ని కొనసాగిస్తున్న బ్రాహ్మణ సమాజ్ మహిళలు



ఆదిలాబాద్: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భవాని మాత కృపాకటాక్షాలు తమపై ఉండాలని ఉత్తరభారతానికి చెందిన పలువురు దాండియా ఆడుతారు. ప్రస్తుతం జిల్లాలోని ఉత్తరభారతానికి చెందిన పలువురు సంప్రదాయంగా వస్తున్న గార్బా నృత్యం చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని రాజస్థానీ పరశురాం బ్రాహ్మణ సమాజ్ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, హారతి ఇచ్చిన అనంతరం అమ్మవారికి నృత్యార్చన చేయడం సంప్రదాయంగా వస్తుంది. నవరాత్రులు అమ్మవారిని కొలుస్తూ దాండియా నృత్యం ప్రదర్శించడం అనేది సంస్కృతిలో భాగమని వారు చెబుతున్నారు.



నృత్యం చేస్తున్న మహిళలు, యువతులు

అమ్మవారిని కొలుస్తూ దాండియా



నవరాత్రుల్లో ఒక్కోరకమైన రీతిలో దాండియా నృత్యం అమ్మవారి ఎదుట ప్రదర్శిస్తాం. ప్రతీ ఏడాది నవరాత్రి ఉత్సవాల్లో దాండియా ఆడుతాం. అమ్మవారిని కొలుస్తూ భక్తి గీతాలతో దాండియా రూపకాన్ని ప్రదర్శిస్తాం.

– ప్రతిభా శర్మ, జీఎస్ ఎస్టేట్

అమ్మవారి ఆశీస్సులు ఉండాలని..



చిన్న పెద్ద తేడా లేకుండా దాండియా వేడుకల్లో భాగస్వామ్యం అవుతాం. అమ్మవారి ఆశీస్సులు తమపై ఎల్లప్పుడూ ఉండాలని ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయాన్ని మేము సైతం కొనసాగిస్తున్నాం. మాకు వచ్చిన నృత్య రూపకాన్ని భవిష్యత్ తరాలకు సైతం అందజేస్తాం.

కోమల్ దోక్వాల్, రాంనగర్



సంప్రదాయ నృత్యం చేస్తున్న మహిళలు



పేదలందరికీ ఇళ్ల స్థలాలు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రీనివాస్ రెడ్డి

కైలాస్‌నగర్: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షలు అందజేస్తామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని ప్రజాసేవా భవన్‌లో వివిధ వార్డులకు చెందిన మహిళలు, కాలనీవాసులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మళ్లీ ఎమ్మెల్యే జోగు రామన్నకు ఓటువేస్తే ఐదేళ్ల కష్టాలు తప్పవన్నారు. చేతి గుర్తుకే ఓటువేసి కాంగ్రెస్‌ను ఆదరించాలన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటానని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, సంతోష్‌రావు, సుజాత్ అలీ, షకీల్, లింగన్న, చాంద్ పాషా, జంగిలి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జోగు రామన్నకు ఓటమి భయం

ఎదులాపురం: ఎమ్మెల్యే జోగు రామన్నకు ఓటమి భయం పట్టుకుందని కాంగ్రెస్ నాయకుడు కంది శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం జైనథ్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన మహిపాల్‌రెడ్డిని జిల్లా జైలులో కలిసి మాట్లాడారు. ఎమ్మెల్యే జోగు రామన్న కాంగ్రెస్ కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అక్రమ కేసులతో వేధిస్తున్నారని, మహిపాల్ రెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదు చేయడాన్ని ఖండించారు. కాంగ్రెస్‌కు రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణను చూసి ఎమ్మెల్యే కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ సెడ్మకి ఆనందరావు, నాయకులు సంతోష్ రావు, సుజాత్ అలీ, షకీల్, రవి, రాజా, లింగన్న, చాంద్ పాషా, జంగిలి ప్రవీణ్, గంగారం అంజద్ ఖాన్ పాల్గొన్నారు.

ఘనంగా పోలీసు అమరవీరుల దినోత్సవం



నివాళులర్పిస్తున్న ఎస్సైలు



ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

ఉట్నూర్‌రూరల్: పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శనివారం అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉట్నూర్, ఇంద్రవెల్లి, గాదిగూడ, నార్నూర్ మండలాల ఎస్సైలు మనోహర్, సునీల్, మహేశ్, రవికిరణ్‌లు పాల్గొని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. శాంతి భద్రతలను కాపాడేందుకు విధుల్లో ప్రాణాలు కోల్పోయి అమరులైన వారి కుటుంబాలకు శాంతికలగాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఇందులో భాగంగా పోలీస్‌స్టేషన్ నుంచి ఐబీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

విజయదశమి వేడుకలను విజయవంతం చేయండి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న జోగు ప్రేమేందర్

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని దసరా మైదానంలో నిర్వహించే విజయదశమి వేడుకలను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. శనివారం పట్టణంలోని దస్నాపూర్ కాలనీలో గల దసరా మైదానంలో హిందూ సమాజ్ ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి హనుమాండ్లుతో కలిసి ఏర్పాట్లను ప్రారంభించారు. వేద పండితుల సూచనల మేరకు ఈనెల 23న దసరా ఉత్సవాల వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. దసరా, నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ భరత్, సమితి కోశాధికారి లెనిన్, ఉదయ్, శ్రీరాం, విశ్వనాథ్, దమ్మపాల్ పాల్గొన్నారు.

ఘనంగా గోడం నగేశ్ జన్మదిన వేడుకలు



కేక్‌కట్ చేస్తున్న గోడం నగేశ్

ఉట్నూర్‌రూరల్: మాజీ ఎంపీ గోడం నగేశ్ జన్మదిన వేడుకలను మండల బీఆర్‌ఎస్ నాయకులు లింగోజీతండాలో ఘనంగా నిర్వహించారు. శనివారం గ్రామానికి వచ్చిన ఆయనతో కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాలాజీ, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరాం జాదవ్, సర్పంచ్ హరినాయక్, రషీద్, రమేశ్, దాసండ్ల ప్రభాకర్, ధరణి రాజేశ్ పాల్గొన్నారు.

బోథ్: మాజీ ఎంపీ నగేశ్‌కు బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ శనివారం పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లో ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు. తాంసీ జెడ్పీటీసీ రాజు, భీంపూర్ జెడ్పీటీసీ సుధాకర్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, జుగాదిరావు, మహేందర్ సింగ్, శేఖర్, హరీష్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్ మాజీ ఎంపీ గోడం నగేశ్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆదిలాబాద్ పట్టణంలోని ఆయన నివాసంలో బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్, భీంపూర్, తాంసి జెడ్పీటీసీలు కుమ్ర సుధాకర్, తాటిపెల్లి రాజులు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

'రైతు రాజ్యమే కేసీఆర్ లక్ష్యం'



బీఆర్‌ఎస్‌లో చేరుతున్న గ్రామస్తులు

తలమడుగు: రైతు రాజ్యమే సీఎం కేసీఆర్ లక్ష్యమని బోథ్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. శనివారం మండలంలోని బరంపూర్‌లో పర్యటించారు. మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. రానున్న ఎన్నికల్లో ఆదరిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈసందర్భంగా పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ తోట వెంకటేశ్, మెట్టు కిరణ్, కేదారేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జీవన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

తాంసీ: మండలంలోని పొన్నారి గ్రామంలో శుక్రవారం రాత్రి దుర్గామాత మండపం వద్ద అనిల్ జాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దుర్గామాత కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. సర్పంచ్ అశోక్, వైస్ ఎంపీపీ రేఖ రఘు, దుర్గామాత కమిటీ సభ్యులు శంకర్, రాజు, నాగారెడ్డి, అరుణ్ పాల్గొన్నారు.

అల్పాహార పథకానికి బడ్జెట్ పెంచాలి

ఎదులాపురం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందజేస్తున్న అల్పాహార పథకానికి బడ్జెట్‌ను పెంచాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. అల్పాహారంలో బోండా, పూరి, ఇడ్లీ, రవ్వ పెట్టాలన్నారు. అధికారులు ఎండీఎం కార్మికులపై ఒత్తిడి చేయడం మానుకోవాలన్నారు.

డయాలసిస్ యంత్రాలు ఏర్పాటు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆదిలాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిలో డయాలసిస్ యంత్రాలను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ యువజన అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్‌ను కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. పేదలకు అన్ని రకాల వైద్యం అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రిమ్స్ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేవన్నారు. వైద్యుల కొరతతో రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాత్రి వేళలో డయాలసిస్ కోసం వచ్చిన రోగులు కింద పడుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కార్యక్రమంలో బేల మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు మడావి చంద్రకాంత్, భోక్రే శంకర్, సందీప్, మారుతి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి



మాట్లాడుతున్న మాజీ ఎంపీ గోడం నగేశ్

ఇంద్రవెల్లి: బీఆర్‌ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని మాజీ ఎంపీ గోడం నగేశ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. బీఆర్‌ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, కొత్త మేనిఫెస్టోతో ప్రజల వద్దకు పోవాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్ నాయక్ గెలుపు కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మారుతి డోంగ్రె, మాజీ ఎంపీపీ కనక తుకారం, మహ్మద్ అంజద్, కోవ రాజేశ్వర్, మడావి భీంరావ్, ఆశా బాయి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



మాట్లాడుతున్న అన్నమొల్ల కిరణ్

ఎదులాపురం: శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ డిమాండ్ చేశారు. నార్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధుల నిర్వర్తిస్తున్న శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డులు సంఘంలో చేరగా.. శనివారం వారికి జిల్లా కేంద్రంలో కండువాలు కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. సీహెచ్‌సీలో పనిచేస్తున్న కార్మికులకు కాంట్రాక్టర్ తక్కువగా వేతనాలను చెల్లిస్తున్నారన్నారు. జీవో నంబర్ 60 ప్రకారం రూ. 15,600 చెల్లించాల్సి ఉండగా.. కేవలం రూ. 11 వేలు మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు. పండుగ పూట సైతం కార్మికుల పస్తులు ఉండాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కార్యక్రమంలో పాపయ్య, ప్రేమ్‌దాస్, శివ, సంతోష్, సుమిత్ర, జమున, అనసూయ పాల్గొన్నారు.

ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఉట్నూర్‌రూరల్: అసెంబ్లీ ఎన్నికల ప్రచారం మండలంలో జోరుగా సాగుతోంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు తమ అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం పులిమడుగు గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాలాజీ, కమిటీ చైర్మన్ శ్రీరాం జాదవ్, రషీద్, రమేశ్, దాసండ్ల ప్రభాకర్, ధరణి రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయం ప్రారంభం



ప్రారంభిస్తున్న రాథోడ్ రమేశ్

ఉట్నూర్‌రూరల్: మండలంలోని శ్యాంపూర్ బీజేపీ కార్యాలయాన్ని బీజేపీ నాయకులు, మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, కాటం రవీందర్, ప్రకాశ్, శ్రీరాంనాయక్, కొండేరి రమేశ్, రాచంద్ర, దేవిదాస్, లింగాగౌడ్, శ్రీకాంత్, సతీశ్, రవిచందర్ పాల్గొన్నారు.

అయోడిన్ ఉప్పుపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న హెచ్ఈవో

తాంసి: భీంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఆరోగ్య కేంద్ర సిబ్బందికి అయోడిన్ లోపం వలన కలిగే ఆరోగ్య సమస్యలు, వ్యాధులపై హెచ్ఈవో జ్ఞానేశ్వర్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ గంగాధర్, స్టాఫ్‌నర్స్ పూర్ణిమ, ప్రవీణ, సిబ్బంది సంధ్యారాణి, దివ్య, వివేక్, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా కుంకుమార్చన



కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

ఇంద్రవెల్లి: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రధాన్‌గూడ దుర్గాదేవి మండపం కుంకుమార్చన నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు. గ్రామ పటేల్ గేడం జ్ఞానేశ్వర్, గోండ్‌గూడ పటేల్ మడావి ఇంద్రు, గేడం దేవ్‌రావ్, కనక రజినికాంత్, మడావి విశ్వనాథ్, గేడం ఉమేష్, మెస్రం శేఖర్ పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలు




బతుకమ్మ ఆడుతున్న మహిళలు

బోథ్: మండల వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆయా గ్రామాల్లో మహిళలు, యువతులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో వారం రోజులుగా సంఘం భవనం వద్ద బతుకమ్మ ఆడుతున్నారు.

బేల: మండలంలోని మశాల(బి) గ్రామంలో శనివారం రాత్రి వైఎస్ ఎంపీపీ బండి సుజాత సుదర్శన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్యే జోగు రామన్న ముఖ్య అతిథిగా పాల్గొని, బతుకమ్మ వద్ద ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ధర్మ సమాజ్ పార్టీలో చేరికలు



కండువా కప్పుతున్న గణేష్ మహరాజ్

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్మ సమాజ్ పార్టీ కార్యాలయంలో మంచిర్యాల జిల్లాకు చెందిన పలువురు బీసీ నాయకులు శనివారం పార్టీలో చేరారు. వీరికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు అగ్గిమల్ల గణేష్ మహరాజ్ కండువాను కప్పి పార్టీలోకి ఆ హ్వానించారు.బీసీ, ఎస్సీ, ఎస్టీలు రాజకీయంగా చైతన్యం కావాలన్నారు. కార్యక్రమంలో బె ల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జంగంపెల్లి రామస్వామి, బరుకుంటి రాజీ వ్, కరాడి గంగన్న, దర్శనాల అశోక్, కొండమడుగు గణేశ్, బడుగు రాజేశ్వర్, సర్కిల్ నరేశ్, అగ్గిమల్ల నవీన్, సాయికుమార్ పాల్గొన్నారు.